
Be Happy
గడిచిపోయిన నిన్నటి కంటే..
రూపే లేని రేపటి కంటే..
గడుపుతున్న ఈ రోజు..
ఎంతో విలువైంది..
అందరితో ఆనందంగా ఉందాం..
అందరికీ ఆనందాన్ని పంచుదాం.



సాధ్యమైనంత వరకూ ఎదుటి వారికి
మంచిని చేయడానికి ప్రయత్నించండి

మనం చేసిన మంచి తప్పకుండా,
కష్టాల్లో ఉన్నప్పుడు తిరిగి మనల్ని చేరుతుంది

ప్రపంచంలో మూడురకాల మగవాళ్లుంటారు.

మొదటిరకం. వీళ్లు పెళ్లి చేసుకోకుండా
ఒంటరిగా ఉంటారు, అద్భుతాలు సృష్టిస్తారు

రెండవరకంవారికి గర్ల్ ఫ్రెండ్స్ మాత్రమే
ఉంటారు. వారు ఆ అద్భుతాలను
చూడగలుగుతారు

మిగిలినవారు మూడోరకం.
పెళ్లిచేసుకుంటారు.తమ జీవితంలోకూడా
ఏదన్నా అద్భుతం జరక్కపోదా అని
ఎదురుచూస్తుంటారు
😜😜


ఎదుటివాడు
మంచోడో.. చెడ్డోడో
అని వేలు పెట్టి చూపే హక్కు
ఎవ్వరికీ లేదు..
ఎవరి జీవితం వారి ఇష్టం
నచ్చితే మాట్లాడు
నచ్చకపోతే వదిలేయ్
అంతే..!

నిత్యసత్యం

బడికి పోవడం మొదలయ్యాక
తెలిసింది ఆటల విలువ

కాలేజీలో చేరిన తర్వాత తెలిసింది
స్కూలు విలువ

ఉద్యోగానికి వెళ్ళిన తర్వాత తెలిసింది
చదువు విలువ

పదవీ విరమణ చేశాక తెలిసింది
ఉద్యోగం విలువ

మరణానికి దగ్గరవుతున్నప్పుడు
తెలిసింది జీవితం విలువ

ఏదైనా మన చేతిలో ఉన్నప్పుడు
తెలియదు దాని అసలు విలువ.

నిన్ను బాధపెట్టిన వారిని


నిన్ను నిందించు వారిని

నిన్ను దూషించిన వారిని

క్షమించు

ఎవరు ఉన్నా లేకున్నా

దేవుడు నీకు తోడుంటాడు


ఎవరైనా నవ్వితే మీ వల్ల
నవ్వాలి కానీ మిమ్మల్ని
చూసి నవ్వకూడదు ..
ఎవరైనా ఏడిస్తే మీకోసం
ఏడవాలి కాని మీవల్ల
ఏడవకూడదు ..
వాక్యాలు చిన్నవే కావొచ్చు
భావం మాత్రం
పెద్దది ..ఆలోచించండి మీకే
అర్ధమవుతుంది ..


శుభోదయం
పరిస్థితులు ఎప్పుడూ
మన అధీనంలో ఉండవు
కానీ ప్రవర్తన ఎప్పుడూ
మన ఆధీనంలోనే ఉంటుంది
అందుకే మంచి ప్రవర్తనను
కలిగి ఉందాం

నువ్వు ఒకరికి కీడు

చేయాలని చూస్తే

నీకు కీడు చేసేవాడు

నీ పక్కనేయ ఉంటాడని

గుర్తించుకో


ఈ ప్రపంచంలో నీ దగ్గర
ఏమి లేక పోయినా...
అందరికి పంచగల ఒకే ఒక వస్తువు
నీ చిరునవ్వు...!!!


బతకడం వేరు.. జీవించడం వేరు

బతకటంలో ప్రాణం మాత్రమే ఉంటుంది

జీవించడంలో సంతృప్తి, అనుభూతి

ఉంటుంది

దేవుడు వరాలను ఇవ్వడు
శాపాలను కూడా ఇవ్వడు
అవకాశాలను మాత్రమే ఇస్తాడు
వాటిని వరాలుగా మార్చుకోవడం
శాపాలుగా మార్చుకోవడం
మన చేతుల్లోనే ఉంటుంది



జీవితం బాగుండాలంటే పేరులో అక్షరాలు
మార్చుకోమనీ, అంకెలు మార్చుకోమనీ,
ఇల్లు మార్చమనీ, ఇలవేలుపుని
మార్చమనీ చెబుతారు. కానీ బుద్ధి
మార్చుకోమని ఎవ్వరూ చెప్పరు.

-గరికిపాటి


గంధపు చెట్టు
తనను నరికే గొడ్డలికి కూడా
సువాసననిస్తుంది
అలాగే
మంచి వ్యక్తిత్వం ఉన్నవారు
తనను దూషించే వారికి కూడా
మంచే చేస్తారు

ఇతరుల గురించి

నీకు చెప్పేవారు..


నీ గురించీ ఇతరులకు చెబుతారు..

మనం ఎంతమందితో ఎన్ని అబద్ధాలు
చెప్పినా..
మన అంతరాత్మ మాత్రం మనకు నిత్యం
ఏది ఒప్పో, ఏది తప్పో చెప్తూనే ఉంటుంది

శుభరాత్రి


బలహీనులు మాత్రమే
ప్రతీకారం కోరుతారు.
బలవంతులు మాత్రమే
సహిస్తూ మౌనంగా ఉంటారు.
బుద్ధిమంతులు మాత్రమే
Salluquotes.blogspot.in
జరిగినవి మరచిపోయి
ప్రశాంతంగా జీవిస్తారు.

"సింహాన్ని ఎవరు అడవికి రాజును
చేయలేదు.
దానికున్న లక్షణమే దానిని మృగరాజును
చేసింది.
అలాగే ఎవరు నిన్ను గొప్పవాడిగా
గుర్తించనవసరం లేదు.
నీలో వున్న గుణమే నిన్ను గొప్పవాడిగా
చేస్తుంది"


వినడంలో మనిషి
తొందర పడాలి కానీ
మాట్లాడటంలో మాత్రం
తొందర పడకూడదు


నీకు అందనిదాని కోసం ఆశపడకు
నీకు నచ్చనిదానికోసం కష్టపడకు
నీకోసం కష్టపడేవారిని మరచిపోకు..
నిన్ను ఇష్టపడేవారిని మాత్రం...
ఎన్నటికీ వదులుకోకు


గొప్పవాడు అంటే
నీతి సూత్రాలు చెప్పేవాడు కాదు
నీతిని జరిగించి చూపించేవాడు.
PASSION GOD

విజేత వెనక ఉండేది

అదృష్టమో.. మంత్రదండమో కాదు


ప్రణాళిక, శ్రమ,


అంకిత భావంతో కూడిన ఆచరణ

శుభోదయం






ఎవరితో ఎంతవరకు ఉండాలో
అంతవరకే ఉండాలి
అందరూ మనవాళ్ళు అనుకొని
మంచికోసం ఏదైనా చెప్తే
మనం చెడ్డవాళ్ళం అయిపోతాం..


మనిషిలో అహం తగ్గిన రోజు
ఆప్యాయత అంటే ఏంటో అర్థమవుతుంది.
గర్వం పోయినరోజు ఎదుటివారిని
ఎలా గౌరవించాలో తెలుస్తుంది.
నేనే, నాకేంటి అనుకొంటే
చివరికి ఒక్కడిగానే ఉండిపోవాల్సివస్తుంది.
గౌరవమర్యాదలు, ఇచ్చిపుచ్చుకుంటూ ఆనందంగా
ఇతరులతో కలిసి జీవించటమే మంచి జీవితం.


మనకిష్టమైన దాన్ని
కష్టపడి సంపాదించినదాన్ని
అంత తొందరగా వదులుకోలేం..
అది మనిషయినా..
మనీ అయినా...
శుభోదయం


నిజాలు చెప్పి నిజాయితీగా
ఉండేవాడి కన్నా..
అబద్ధాలు చెప్పి ఆకట్టుకునే
వాడినే..
ఈ ప్రపంచం ఎక్కువగా
నమ్ముతుంది..
మిత్రమా..


శ్రీరామ్
శుభోదయం
స్నేహితుడు విజయం సాధిస్తే
వాడు నా స్నేహితుడురా అని
గర్వంగా చెప్పుకో
స్నేహితుడు పరాజయం పొందితే
నీకు నేనున్నానురా అని
అతడి భుజం తట్టి
పక్కనే నిలబడు


దేవుడు అందరినీ అందంగానే సృష్టించాడు.
కొందరికి రూపం ఇస్తే.. మరికొందరికి
మనసు ఇచ్చి..
మనం చూసే చూపులోనే..తేడా అంతా.

ఇది బాగా గుర్తు పెట్టుకో

ఈ లోకం ఎప్పుడైనా సరే, మంచివాడ్ని
ఎప్పుడు "మంచివాడు" అని అనదు,
మంచివాడిగా నటించేవాడినే మాత్రమే
"వీడు చాలా మంచివాడు" అని అంటుంది.

మంచితనాన్ని గుర్తించే మంచితనం
చాలా మందికి ఉండదు

ధనవంతుడు

సముద్రం లాంటివాడు

ఒక్కరి దాహం కూడా తీర్చలేడు


గుణవంతుడు

బావిలాంటోడు ఊర్లో అందరి

దాహం తీరుస్తాడు


నీ వెంటరాని
ఇంటినీ,ఒంటినీ రోజూ కడుగుతావు
మరి నీ వెంట వచ్చే
మనసునెప్పుడు కడుగుతావు.


ఇతరులకు...
"సాయం" చేసే గుణం నీదైతే..
నువ్వు ఏ "గుడి"మెట్లు ఎక్కాల్సిన
అవసరం లేదు.!!
ఇతరుల...
"మంచి" కోరే మనస్సు నీదైతే..
నువ్వు ఏ"మసీదు"మార్గం
పట్టాల్సిన అవసరం లేదు.!!
ఇతరుల...
"వృద్ధి" తలిచే తలంపు నీదైతే..
నువ్వు ఏ "చర్చి"గేట్ తెరవాల్సిన
అవసరం లేదు.!!
అందుకే నేను నమ్ముతాను,
దయ గల హృదయమే దేవాలయం.
సాయం చేసే మనిషే సర్వేశ్వరుడు.!!


దేవుడు.. ఒకరి వల్ల...
మన.. ఆనందాన్ని....
దూరం... చేస్తే...
ఖచ్చితంగా....
మరొకరి.. వలన
ఆ ఆనందాన్ని....
ఇచ్చి తీరుతాడు..ఇది నిజం
JYOTHI



ప్రతి సమస్యకు ఒక పరిష్కారం

ప్రతి నీడకు ఒక వెలుగు

ప్రతి బాధకు ఒక ఓదార్పు ఉండే ఉంటుంది.

విశ్వాసం కోల్పోకుండా

ప్రయత్నం చేయడం మరవద్దు


Life లో first time
మర్చిపోవడానికి కూడా Tablet
ఉంటే బాగుండు అనిపిస్తుంది...
ఎందుకంటే కొన్ని జ్ఞాపకాలు
గుర్తు వస్తుంటే బ్రతకడం చాలా
కష్టంగా ఉంది...

నాలో ఉన్న లోపాలు
నాకు చెప్పండి...
ఇతరులకు కాదు...

ఎందుకంటే
సరి చేసుకోవాల్సింది నేను...
వాళ్ళు కాదు...!



గడిచిన కాలం
చాలా బాగుంటుంది
ఎందుకంటే
మళ్ళీ తిరిగి రాదు కాబట్టి
రాబోయే కాలం
అందంగా ఉంటుంది
నచ్చినట్టు ఊహించుకుంటాం కాబట్టి

వాదించే వారికి
నువ్వెంత తక్కువగా
స్పందిస్తే.. అంత
ప్రశాంతంగా
ఉండగలుగుతావు..!


ప్రపంచంలో ఎన్ని వింత
జబ్బులు వచ్చి
ప్రాణాలు తీస్తున్నా..
వాటికి ఏదోఒకరోజు
మందుని తయారుచేసి
ప్రాణాలు
కాపాడవచ్చు..కానీ
ఎదుటివాడిని ముంచి
పైకి ఎదగాలి అనే
జబ్బుకు ఎన్ని
యుగాలైనా మందు
లేదు..

శత్రువు నిన్నెంత బాధపెట్టినా..
శత్రువు ముందు బాధపడకు..!!
ఎందుకంటే నీ బాధ వారికింకా
సంతోషాన్నిస్తుందే కానీ
కనికరించేలా చేయదు
కష్టమో.. నష్టమో.. నవ్వుతూనే ఉండు
ఆ నీ నవ్వే వారి గుండెల్లో
మంట పెట్టేది..!!




ప్రశాంతంగా జీవించాలి అనుకుంటే
ఎదుటివారు మారాలి అని గాని, మార్చాలి
అని గాని ప్రయత్నించకండి.
మీరే మారండి..
కాళ్ళకి ఏమి గుచ్చుకోకుండా ఉండాలంటే
మనమే చెప్పులేసుకుంటాంగాని
రోడ్డంతా తీవాచి పరుస్తామా..!!


కష్టాలు
పార్ట్ ఆఫ్ లైఫ్
వాటిని ఎదుర్కోవడమే
ఆర్ట్ ఆఫ్ లైఫ్

విడిచిపెట్టాల్సిన ఐదు లక్షణాలు


1. అందరినీ సంతృప్తి పరచాలని అనుకోవడం

2. అనవసరంగా ఎక్కువగా ఆలోచించడం

3. నిన్ను నువ్వే కించపరుచుకోవడం

4. మార్పుకి భయపడటం

5. గతంలో జీవించడం


నీ జీవితాన్ని ఎప్పుడు ప్రక్కవారితో
పోల్చుకోవద్దు. ఎందుకంటే సూర్యచంద్రలు
ఇద్దరూ మనకి వెలుగును ఇచ్చేవారే
కాని ఎవరు గొప్ప అంటే సమాధానం లేదు
ఎవరి టైమ్ లో వారే గొప్ప
మనము కూడా అంతే దేనికైన టైమ్ రావాలి

ప్రపంచంలో ఒక్క మనిషికి
మాత్రమే ఉండే ప్రమాదకరమైన
మానసిక రోగం"ఓర్వలేనితనం".
తనకు లేనిది, ఉన్నవాళ్ళను
చూసి ఏడ్చేవాడికి ఎన్ని ఉన్న
వాడు నిత్యదరిద్రుడే.

గొప్ప జీవితం అంటే
సుఖంగా బ్రతకడం
కాదు.
ధర్మంగా బ్రతకడం.

మనిషికి
కోపం ఉండొచ్చు కానీ
మనిషిని వదులుకునేంత
కోపం ఉండకూడదు





వర్షం, సూర్యుడు
ఉన్నపుడే మొక్క ఎలా ఎదుగుతుందో
అభినందనలు, విమర్శలు ఉన్నపుడే
మనిషి ఎదుగుతాడు
J

ఒక సీతాఫలంలో
చాలా విత్తనాలు ఉంటాయి..
కానీ ఆ విత్తనాలను అన్నీ మొక్కలుగా
మారవు..
ఏ విత్తనం అయితే
వచ్చే వర్షాలకు,,కాసే ఎండలకు,వీచే గాలులకు
తట్టుకుని భూమి పొరల్లో ఉంటుందో ఆ
విత్తనమే మొక్కగా మారి మహావృక్షం
అవుతుంది..!!
అలాగే
ఏ మనిషి అయితే తనకు వచ్చే బాధలను
భరిస్తూ, వచ్చే దుఃఖాలను సహిస్తూ,కలిగే
కష్టాలను ఎదుర్కొని ధైర్యంగా నిలబడతాడో
వాడే విజేతగా మారుతాడు.


మన చేసే చిన్న సాయం వలన,
ఈ ప్రపంచం ఏమి మారిపోదు,
కానీ.. సాయం పొందిన వారి ప్రపంచం,
కచ్చితంగా మారుతుంది,
ఆ ప్రపంచంలో మీ స్థానం
ప్రత్యేకంగా మిగులుతుంది..!!!


శుభోదయం ❤️ 🙏




ఏదో ఒకనాటికి
తరిగిపోయే
ఐశ్వర్యం కన్నా
చిరకాలం
నిలిచిపోయే
మంచితనం మిన్న
అలాంటి మంచి
మనస్సున్న
మీకు చిరునవ్వుతో
శుభోదయం
భారతదేశపు #1 షార్ట్ న్యూస్ యాప్. డౌన్లోడ్
way2news
#IndiaReadsWay2News


మన సంస్కారం చెబుతుంది
కుటుంబం ఎలాంటిదో
మనం మాట్లాడే మాటలు
చెబుతాయి
స్వభావం ఏమిటో
మనం చేసే వాదన చెబుతుంది
జ్ఞానం ఎంతుందో
మనం చూసే చూపు చెబుతుంది
ఉద్దేశ్యం ఏమిటో
మన వినయం చెబుతుంది
నేర్చిన విద్య ఎలాంటిదో


గాలి మన కంటికి కనిపించికపోయినా
మనకు ప్రాణం పోస్తుంది..
అలాగే
మనం చేసే మంచి పనులు పదిమందికి
తెలియకపోయినా పర్వాలేదు
కానీ
మనం చేసే సాయం వల్ల ఒకరికి
ఉపయోగపడిన, ఒక్కరి జీవితంలో అయినా
సంతోషం వస్తే చాలు అంతే..!!



way2news
Good Morning
కష్టాలు అందరికీ ఉంటాయి
కొందరు కన్నీటితో చెబుతారు
కొందరు చిరునవ్వుతో
కప్పేస్తారు
ji
శుభోదయం


ఎప్పుడు కూడా గొర్రె
'కసాయి' వాడినే నమ్ముతుంది..
కాపరిని నమ్మదు.
ఎందుకంటే...
'కాపరి' గొర్రెను
నడిపించుకుంటూ తీసుకువెళ్లాడు.
అదే 'కసాయి' దాన్ని భుజాన
మోసుకుంటూ తీసుకువెళ్తాడు.


Goodnight
జీవితంలో ఎవరికి ఎవరూ..
శాశ్వతం కాదు..
ఉన్నన్ని రోజులు
ఒకరికొకరు తోడుగా..కలిసి మెలిసి
సంతోషంగా బ్రతకడంలోనే
నిజమైన ఆనందం ఉంది!!


శుభోదయం
నువ్వు నమ్మినవాళ్ళు మోసం చేస్తే
కుమిలిపోకు
గుడ్డిగా నమ్మడం నీ తప్పేనని సరిపెట్టుకో
కానీ ఒక్కటి మాత్రం గుర్తుపెట్టుకో
దేవుడనేవాఢు ఒకడున్నాడు
లెక్క సరిచేయకుండా ఊరుకోడు

స్కూల్లో నేర్పిన పాఠాలు
అయినా
మర్చిపోతామేమో కానీ
కొందరు నిజ జీవితంలో నేర్పిన
గుణపాఠాలను మాత్రం
మర్చిపోలేం
అవి మంచైనా.. చెడైనా..



Telugu
నలుగురి స్త్రీలను నీ జీవితంలో
ఎప్పుడు మరవకు ..
1. నిన్ను పుట్టించిన స్త్రీని
2. నీతో పాటు పుట్టిన స్త్రీని
3. నీకోసం పుట్టిన స్త్రీని
4. నీకు పుట్టిన స్త్రీని
అంతర్జాతీయ
మహిళా దినోత్సవ శుభాకాంక్షలు

అప్పటి రూపాయికి
తిండి దొరికేది...
అందుకే నాణెంపై
ధాన్యం బొమ్మ ఉండేది.



ఇప్పటి రూపాయికి
ఏమీ రాదు కనుక
బొటన వేలి బొమ్మ పెట్టారు.
ఆకలేస్తే చీక్కోమని..!!



ఒకరి అదృష్టాన్ని

ఎక్కువ చేసి చూడకూడదు..!!

ఇంకొకరి దురదృష్టాన్ని


తక్కువ చేసి చూడకూడదు..!!


ఎందుకంటే...ఎవరి తలరాత

ఎప్పుడు, ఎలా మారుతుందో

ఎవరూ చెప్పలేరు..!!




ఆడవాళ్ళ మీద ఎన్ని జోకులేసిన ప్రతి దానికి
ఆధారపడేది మాత్రం వాళ్ళ మీదే ఎలా
అంటారా
దాహం వేస్తే గంగ, ఆకలి వేస్తే అన్నపూర్ణ,
ఉద్యోగానికి విద్య, ఖర్చుకి లక్ష్మి, మనస్సుకి
శాంతి అంతేనా, ఉదయం ఉష, సాయంత్రం
సంధ్య, ఆపై ఆత్మీయతను పంచడానికి అమ్మ,
భార్య, అక్క, చెల్లి కావాలి నిజమే కదా ఫ్రెండ్స్
శుభరాత్రి



అబద్ధాలతో, మోసాలతో
కీర్తి, ప్రతిష్ఠలను
ఎంత గొప్పగా నిర్మించుకొన్నా..
అవి కుప్పకూలి పోవడానికి
ఒక్క "నిజం" చాలు.
అందుకే కష్టమైనా సరే
నీతిగా బ్రతకడమే మనిషికి
ఉత్తమ మార్గం
శుభోదయం

అన్ని వ్యాధుల్లో కల్లా
భయంకరమైన వ్యాధి

"అహంకారం"

అది సోకిన వాళ్ళు సంతోషంగా ఉండరు,
ఎదుటి వారిని సంతోషంగా ఉండనివ్వరు

నీకు ఎంత "డబ్బు" అయిన
ఉండొచ్చు ఏమో కానీ,
మనుషులను చులకనగా చూసే
"జబ్బు" ఉండకూడదు.


పేదోడు రోడ్డుపై తోపుడు
బండ్ల వాళ్ళ దగ్గర
కొంటాడు
గొప్పోడు సూపర్
మార్కెట్లో వాడే తోపుడు
బండి తోసుకుంటూ
కొంటాడు
అదే విచిత్రం😂😂

పెద్దవారితో మర్యాదగా
మంచి హోదాలో ఉన్నవారితో
గౌరవంగా
మనసుకు నచ్చిన వారితో
ప్రేమగా
స్నేహితులతో చనువుగా
తెలియని వారితో
ఎంత అవసరమో అంత వరకే
మాట్లాడాలి..!!

నీకు ఏమి ఇవ్వాలో తెలిసిన దేవుడికి
ఎలా ఇవ్వాలో కూడా తెలుసు
నీకు ఆయువు పోసిన దేవుడికి
నీ ఆపదను తొలగించడం కూడా తెలుసు
అందుకే
కష్టం వచ్చిందని కంగారు పడకు
సుఖాలు రాగానే సంబరపడిపోకు..!!

తెలివి ఉందని
ఇతరులను ఎప్పుడూ
మోసం చేయడానికి
ప్రయత్నించకు
ఎందుకంటే భగవంతుడు
అందరికంటే తెలివైనవాడు
కచ్చితంగా
నిన్ను మోసం చేస్తాడు

తస్మాత్ జాగ్రత్త

పూర్వకాలంలో మనుషులు
ప్రేమమయులు
వారు బంధాలను నిలబెట్టుకునే
ప్రయత్నం చేసేవారు
తర్వాత కాలంలో మనుషులు
ప్రాక్టికల్ అయిపోయారు
స్వలాభం కోసం బంధాలను
కొనసాగించారు
కానీ ఇప్పుడు పూర్తిగా ప్రొఫెషనల్స
లాభం ఉంటేనే బంధాలను
కలుపుకుంటున్నారు